ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -93 పేజీలు - 08 వెల - 06/-
సోమవారం 14 జులై 2025




# విలక్షణ నటుడు
# కోట కన్నుమూత

## వృద్ధాప్య సమస్యలతో హైదరాబాద్లో తుదిశ్వాస

- అంత్యక్రియలకు హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు
- నివాళి అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు,
- తెలంగాణ సీఎం రేవంత్
- బహుముఖ ప్రజ్ఞాశాలికోట మృతిపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి
- రాష్ట్రపతి సహా ప్రముఖుల సంతాపం

2లో



- తెలుగు చలన చిత్రసీమ కన్నీరుమున్నీరు
- విలనిజానికికొత్త రూపు ఇచ్చిన నటదిగ్గజం
- 750 చిత్రాలతో చెరగని ముద్ర
- వరించిన 9 నంది అవార్డులు, పద్మశ్రీ
- విజయవాడలోబీజేపీ ఎమ్మెల్యేగా సేవలు

విసినారిగా, మధ్యతరగతి తండ్రిగా, అల్లరి తాతయ్యగా, అవినీతి నాయకుడిగా, కామెడీ విలన్‌గా, నవ్వించే పోలీస్‌గా, భయపెట్టే మాంత్రికుడిగా ఇలాంటి ఎన్నో పాత్రలకు తన నటనతో జీవం పోసిన విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారు జామున ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు.

# బోనాల సంబరం..

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన రేవంత్ రెడ్డి
- ఇతర మంత్రులు కూడా ఈ వేడుకలో పాల్గొన్న వైనం
- ప్రత్యేక పూజలు చేసిన సీఎం, మంత్రులు





సికింద్రాబాద **జులై 13 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి లష్కర్ బోనాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పలువురు కేబినెట్ సహచరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మంత్రి సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు.మిగతాది 2లో...

# ఐదేళ్ల కాలవ్యవధితో ఏపీ
# అంతరిక్ష విధానం

- స్పేస్ పాలసీ ప్రకటించిన ఏపీ ప్రభుత్వం
- స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆదేశాలు
- దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం



అమరావతి **జులై 13 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఐదేళ్ల కాలానికి వర్తించే కొత్త అంతరిక్ష విధానాన్ని (స్పేస్ పాలసీ) ప్రకటించింది. ఈ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర స్పేస్ సిటీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.ఈ స్పేస్ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడం వంటి లక్ష్యాలను ప్రభుత్వం పెట్టుకుంది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను ఈ ప్రాజెక్టులలో భాగస్వామ్యులుగా చేసుకోవాలని సూచించింది.స్పేస్ సిటీ కార్పొరేషన్ అంతరిక్ష ప్రాజెక్టుల అమలుకు సహాయం చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ స్పేస్ సిటీలు సత్యసాయి మరియు తిరుపతి జిల్లాల్లో ఏర్పాటు చేయబడతాయి. భూ కేటాయింపులు మరియు దరఖాస్తుల పరిశీలన వంటి ప్రక్రియలు ఒక కమిటీ ద్వారా అనుమతులు పొందుతాయని ప్రభుత్వం తెలియజేసింది.

# రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు నలుగురు

## ఇద్దరు బీజేపీ నేతలు, మరో ఇద్దరు అనుబంధ సభ్యులు నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము



2లో



# విద్యుత్ చార్జీలు పెంచం

## : మంత్రి గొట్టిపాటి

బద్వేలు**జులై 13 (రిపబ్లిక్ న్యూస్)** భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని,ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆదివారం కడప జిల్లా బద్వేలులో ఆయన మీడియాతో మాట్లాడారు.జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు,మిగతాది 2లో...

# రైలు కోచ్ లలో సీసీ కెమెరాలు

## రైళ్లలో ఇక భద్రతకు పెద్దపీట... చీమ చిటుక్కుమన్నా తెలిసిపోతుంది!

## ప్రయాణికుల భద్రతపై రైల్వే శాఖ కీలక నిర్ణయం

## ఇప్పటికే ట్రయల్స్ నిర్వహణ



2లో

# విలక్షణ నటుడు కోట కన్నుమూత



**జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**
నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో భిన్న పాత్రలు పోషించి తెలుగువారి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించు కున్నారు. ఎస్వీ రంగారావు, కైకాల సత్యనారాయణ, రావు గోపాలరావు శకం ముగిసిన తరువాత ఆ లోటును భర్తీ చేసిన నటుడు కోట శ్రీనివాసరావే. తన నటనతో ఓ పక్కన నవ్విస్తూనే.. మరోపక్క ప్రతి నాయకుడిగా విలనిజానికి సరికొత్త అర్థం చెప్పి ప్రేక్షకులతో శభాష్ అనిపించుకున్న వైనమే ఆయన్ని అరుదైన విలక్షణ నటుడిగా నిలబెట్టింది.

కోట శ్రీనివాసరావు 1942 జూలై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో జన్మించారు. చిన్నప్పట్నుంచే నటన అంటే అమితాసక్తి. దీనికితోడు తన అన్నయ్యలు ఇద్దరూ కూడా నటన అంటే మక్కువ కలవారే కావడంతో రంగస్థలం వైపు నడిచేలా చేసింది. ఓ పక్క స్టేట్‌బ్యాంక్‌లో పనిచేస్తూనే మరో పక్క నాటకాల్లో నటించడం మొదలుపెట్టారు.

కోటను చిత్రసీమకు పరిచయం చేసింది దర్శకుడు కె.వాసు. ఆయన తెరకెక్కించిన 'ప్రాణం ఖరీదు' (1978)తోనే కోట తొలిసారి తెరపై తళుక్కు మన్నారు. ఇదే సినిమాతో చిరంజీవి కెరీర్ స్టార్ట్ కావడం విశేషం.

నాటకాల్లో కోట ప్రతిభను గమనించిన జంధ్యాల 'అమరజీవి', 'బాబాయ్ %-% అబ్బాయ్' వంటి తదిరత చిత్రాల్లో అవకాశాలిచ్చి ప్రోత్సహించారు. ఇటువంటి తరుణంలో కోట నట జీవితాన్ని 'ప్రతిఘటన' మలుపు తిప్పింది. టి.కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రంలో 'నమస్తే తమ్మీ..' అంటూ తెలంగాణ యాసతో మినిస్టర్ కాశయ్యగా కోట అభినయం అందరినీ ఆకట్టుకుంది. ఇందులోని నటనకుగాను ఆయన తొలి నంది అవార్డును అందుకున్నారు. అంతేకాదు సినిమాల్లో తెలంగాణ మాండలికం ప్రాముఖ్యత పెరిగేందుకు దోహం చేసిందీ పాత్రే కావడం మరో విశేషం.

అలాగే జంధ్యాలను సైతం 'ప్రతిఘటన' సినిమా మురిపించింది. కోటలోని నటునికి ఛాలెంజ్ విసిరేలా ఆయన 'అహ%ా%నా పెళ్ళంట' సినిమా కోసం 'లక్ష్మీపతి' పాత్రను క్రియేట్ చేశారు. జంధ్యాల అంచనాలను మించి ఆ పాత్రలో కోట అత్యద్భుతంగా నటించారు.

అందులో పలు సన్నివేశాల్లో కోట పూయించిన నవ్వులు ఈనాటికీ గుబాళిస్తూనే ఉండడం విశేషం. సురేశ్ ప్రొడక్షన్స్ అధినేత డి.రామానాయుడు నిర్మించిన ఈ సినిమా ఘనవిజయం సాధించింది. అయితే ఈ కథను జంధ్యాల నెరేట్ చేసినప్పుడు నిర్మాత రామానాయుడు 'లక్ష్మీపతి' పాత్రలో రావుగోపాలరావుని ఊహించుకున్నారు. కానీ ఈ పాత్రకు కోట అయితే బాగుంటుందని రామానాయుడిని అతికష్టమ్మీద జంధ్యాల ఒప్పించారు. అప్పటి వరకు మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్న కోటకు 'అహ..నా పెళ్లంట' సక్సెస్‌తో వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది.

కామెడీ విలన్‌గా ప్రేక్షకులను కితకితలు పెట్టిన కోట 'గణేష్' సినిమాలో క్రూరమైన విలన్ పాత్రలో వణుకు పుట్టించారు. ప్రజల రక్తం తాగే ఆరోగ్య మంత్రిగా ఆయన పలికించిన హావభావాలు ఒళ్ళు గగుర్పొడిచేలా ఉంటాయి. ఈ సినిమాలో గుండుతో, భయంకరమైన కళ్ళతో ఆయన ఆహార్యం



కూడా భయంకరంగా ఉంటుంది.

'గాయం'లో 'గద్దైతే నేను ఖండిస్తున్న' అంటూ గురు నారాయణ్ పాత్రతో కోట తెరపై చేసిన సందడేమీ తక్కువ కాదు. ఈ పాత్రకు విరుద్ధంగా 'మనీ' సినిమాలో బట్లర్ ఇంగ్లీష్‌తో మాట్లాడే అల్లాదీన్‌గా ప్రేక్షకులను మనసారా నవ్వించారు.

అలాగే 'మామగారు' సినిమాలో పోతురాజుగా కోట ఆకట్టుకున్నారు. ఈ సినిమాతోనే బాబూ మోహన్, కోట కాంబినేషన్‌కి మంచి క్రేజ్ ఏర్పడింది. ఈ ఇద్దరి కాంబో దాదాపు 100 సినిమాల్లో నటించింది. ఈ కాంబో అంటే ప్రేక్షకులకు నవ్వులే నవ్వులు.

ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు జీవితంలోని కొన్ని సంఘటనలు ఆధారంగా చేసుకుని 'మండలాధీశు డు' చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌లా కోట నటించారు. అయితే ఇందులో నటించిన తీరు, చెప్పిన డైలాగ్‌ల విధానంపై కోట తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణ, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్, పవన్ కళ్యాణ్, మహేష్‌బాబు వంటి స్టార్ హీరోల దగ్గర్నుంచి నేటి తరం హీరోల చిత్రాల్లోనూ నటించి మెప్పించిన ఘనత కోటదే. 4 దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో తెలుగులో 750 చిత్రాలకు పైగా నటించి చెరిగిపోని ముద్ర వేశారు. తమిళం, కన్నడ, హిందీ, మలయాళం సినిమాల్లో నటించా రాయన. ప్రజానాయకుడిగానూ ప్రజల్లో మంచి స్థానం సొంతం చేసుకున్నారు. 1999-2004 వరకు విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా చేశారు. ఆయన నటించిన చివరి చిత్రం 'హరి హర వీరమల్లు'.

విలక్షణ పాత్రలకు, వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్‌గా నిలిచిన కోట తన నట జీవితంలో తొమ్మిది నంది పురస్కారాలను అందుకున్నారు. ప్రతిఘటన (1995), గాయం (1993), తీర్పు (1994), లిటిల్ సోల్జర్స్ (1996), గణేష్ (1998), చిన్న (2000), పృథ్వీనారాయణ (2002), ఆ నలుగురు (2004), పెళ్ళైన కొత్తలో (2006) చిత్రాలకు నంది అవార్డులను దక్కించుకున్నారు. అలాగే 2012లో 'కృష్ణం వందే జగద్గురుమ్' సినిమాకు సైమా అవార్డును అందుకున్నారు. అరుదైన విలక్షణ నటుడిగా సినీ పరిశ్రమకు చేసిన సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం 2015లో ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారంతో సముచితంగా గౌరవించింది.

'ప్రతిఘటన'లో మినిస్టర్ కాశయ్యగా తనదైన నటనతో ప్రేక్షకుల్ని అబ్బురపరచిన కోట తెలుగునాట ప్రతిభగల నటీనటులకు కొదవ లేదని వాదించిన సందర్భాలు కోకొల్లలు. మనవాళ్ళకి కాకుండా అర్హత లేని పరభాషా నటీనటులకు తెలుగుచిత్ర పరిశ్రమ అధిక ప్రాధాన్యం ఇవ్వడాన్ని తప్పుపడుతూ ఎన్నోసార్లు బహిరంగంగా చర్చించిన ఏకైక నటుడు కూడా కోటనే.

కోట శ్రీనివాసరావుకు ఇద్దరు కూతుర్లు, కొడుకు ప్రసాద్ ఉన్నారు. అయితే కొన్నేళ్ళ క్రితం కొడుకు ప్రసాద్ ఓ ప్రమాదంలో చనిపోయారు. అప్పట్నుంచి మానసికంగా కోట బాగా కృంగిపోయారు. అయినప్పటికీ వెండితెరపై ఆ బాధని తెలియనీకుండా అలరించారు. కుటుంబ సభ్యులు, అభిమానుల కన్నీటి వీడ్కోలుతో కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం మహా ప్రస్థానంలో ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివానం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర జరిగింది.

# బోనాల సంబరం..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తాను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.మహిళా భక్తులు అన్నం, బెల్లం, పెరుగు, వేప ఆకులతో వండిన 'బోనం'ను అమ్మవారికి సమర్పించారు. ఆలయం, దాని చుట్టుపక్కల వీధులన్నీ పండుగ వాతావరణంతో నిండిపోయాయి. సంప్రదాయ వస్త్రధారణతో ఉన్న మహిళలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

వేడుకలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మహిళా భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

ఈ పండుగ తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది. 'రంగం'తో ఈ పండుగ ముగుస్తుంది. ఈ 'రంగం'లో అవివాహిత మహిళ రాష్ట్ర భవిష్యత్తు గురించి అంచనాలను వెల్లడిస్తారు. ఆ తర్వాత ఘట్టాల ఊరేగింపు జరుగుతుంది. దీని తరువాత అమ్మవారి చిత్రపటాన్ని మోస్తున్న అలంకరించిన ఏనుగుతో ఊరేగింపు ఉంటుంది. పసుపు, కుంకుమ పూసుకున్న పోతరాజులు లయబద్ధమైన డప్పుల శబ్దానికి నృత్యం చేస్తూ ఊరేగింపుగా వివిధ ప్రాంతాల గుండా వెళతారు.ఆషాఢ బోనాలు హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ మాసంలో మహంకాళి అమ్మవారిని ఆరాధించే పండుగ. భక్తులు, ముఖ్యంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన కుండలలో ఆహారం రూపంలో నైవేద్యాలు సమర్పిస్తారు.

ఈ పండుగలో భాగంగా ప్రజలు 'రంగం' లేదా భవిష్యత్తు అంచనా, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. సికింద్రాబాద్‌లో జరిగే బోనాలను లష్కర్ బోనాలు అని కూడా పిలుస్తారు. ఇది హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాల్లో దాదాపు నెలరోజుల పాటు జరిగే సంప్రదాయ పండుగలో రెండవ దశ.

ఈ పండుగ గోల్కొండ కోటలోని జగదాంబిక ఆలయంలో ప్రారంభమైంది. పాతబస్తీలోని లాల్ దర్వాజాలోని శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయం, హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి



ఆలయాల్లో వచ్చే ఆదివారం ఉత్సవాలు జరగనున్నాయి.సుమారు 150 సంవత్సరాల క్రితం కలరా వ్యాధి తీవ్రంగా ప్రబలిన తర్వాత ఈ పండుగ మొదట జరుపుకున్నారని నమ్ముతారు. మహంకాళి అమ్మవారి కోపం వలనే ఈ మహమ్మారి వచ్చిందని ప్రజలు నమ్మి, ఆమెను శాంతింపజేయడానికి బోనాలు సమర్పించడం ప్రారంభించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది.

# ఎమ్మెల్సీల జగడం

### తీన్మార్ మల్లన్న ఆఫీసుపై జాగృతి కార్యకర్తల దాడి
### గన్‌మెన్ కాల్పులు
### కవితనుద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణ
### దాడులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరన్న మల్లన్న

ఉప్పల్**జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసు (క్యూ న్యూస్)పై జాగృతి కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఎమ్మెల్సీ కవితను ద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆదివారం మేడ్చల్ జిల్లా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని బోడుప్పల్‌లోని ఆయన కార్యాలయం, సిబ్బందిపై జాగృతి కార్యకర్తలు దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. అడ్డుకోబో యిన గన్‌మెన్‌ల పైనా దాడికి పాల్పడ్డారు. దాంతో మల్లన్నను కాపాడాలని గన్‌మెన్ గాల్లోకి 5 రౌండ్లు కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. ఆఫీసులో గ్లాస్ ఫర్నిచర్ పెచ్చులు గుచ్చుకుని ఇరువర్గాలకు గాయాలు కావడంతో ఆఫీసు మొత్తం రక్తంతో నిండిపోయింది. సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

**నా మీద హత్యాయత్నం చేస్తారా.. ఇక తేల్చుకుదాం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు. ఆఫీస్ ఎదుట మీడియాతో మాట్లాడుతూ.. దాడులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడతాడనుకు ంటే.. భ్రమే అవుతుందని తెలిపారు. తన గన్‌మెన్ వద్ద ఉన్న తుపాకీ లాక్కొని మరీ సిబ్బందిపై దాడి చేశారని, తనతో సహా పలువురికి గాయాలయ్యాయని చెప్పారు. కల్వకుంట్ల కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి పాల్పడిందని ఆరోపించారు. ఇక ఊరుకోబోమని హెచ్చరించారు. తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 'కంచం-మంచం' అనేది తెలంగాణలో ఊతపదమని, తాను చేసిన వ్యాఖ్యలకు ఇంకా కట్టుబడే ఉన్నానని తెలిపారు. తానేం తప్పు మాట్లాడానో ప్రజలు నిర్ణయిస్తారని, రౌడీల్లా దాడి చేయడమే కాకుండా.. ఎదురు కేసు పెట్టారన్నారు. తన రక్తం కండ్లజూశారని, ఆ రక్తం మరకలతోనే ప్రజల్లోకి వెళ్తానన్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించాలని కోరారు. ఈ దాడిపై ఇప్పటికే కంప్లైంట్ చేశామని, పోలీసులపై, వ్యవస్థపైనా నమ్మకముందని, న్యాయం జరుగుతుందనే నమ్ముతున్నామని తెలిపారు.

# అమరావతిలో బిట్స్ క్యాంపస్

### 35 ఎకరాల్లో రూ.1,000 కోట్లతో ఏర్పాటు
### 2027 నుంచి అందుబాటులోకి: బిర్లా

అమరావతి **జులై 13 (రిపబ్లిక్ న్యూస్)** బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) క్యాంపస్‌ను రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు.రూ.1,000 కోట్ల పెట్టుబడితో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.ఆదివారం ఆయన రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ఆడిటోరియంలో నిర్వహించిన స్నాతకోత్సవంలో విద్యార్థులు,సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లస్ (ఏఐ ప్లస్) క్యాంపస్‌ను రెండు దశల్లో దాదాపు 7వేల మంది విద్యార్థుల విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా నిర్మించనున్నామని తెలిపారు.2027 నాటికి ఇది పనిచేయడం ప్రారంభిస్తుందని చెప్పారు. 35 ఎకరాల్లో నిర్మించనున్న ఈ కొత్త క్యాంపస్ ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్,కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ బ్రాంచ్‌ల్లో అండర్ గ్రాడ్యుయేట్, మాస్టర్స్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందని వివరించారు. దీనితో పాటు బిట్స్ సామర్థ్యం పెంచడం, ఏఐని అందిపుచ్చుకోవడంలో భాగంగా వచ్చే ఐదేళ్లలో మూడు ముఖ్యమైన ప్రణాళికలను ఆయన ప్రకటించారు.భారత్‌లోని క్యాంప్‌సల విస్తరణకు 'బిట్స్ విస్తార్' ప్రాజెక్టును ప్రారంభిస్తామని తెలిపారు. బిట్స్‌లో విద్యార్థుల సంఖ్యను 18,700 నుంచి 26 వేలకు పెంచడం ఈ ప్రాజెక్టు

# విద్యుత్ చార్జీలు పెంచం

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు.కడప జిల్లా పోరుమామిళ్ల పరిధిలోని 600 ఎకరాల్లో సోలార్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి బద్వేలు టీడీపీ ఇన్‌చార్జి రితేష్ రెడ్డి తీసుకొచ్చారు. మంత్రి స్పందిస్తూ..సోలార్ విద్యుత్ పరిశ్రమల ఏర్పాటుకు రాయలసీమ అనుకూల ప్రాంతమని,త్వరలో ఆ దిశగా చర్యలు చేపడతామని చెప్పారు.అనంతరం జరిగిన విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశంలోనూ..విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు.

# రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు నలుగురు

న్యూఢిల్లీ **జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**
రాజ్యసభకు నలుగురు సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు. వీరిలో ఇద్దరు బీజేపీ సభ్యులు కాగా, మరో ఇద్దరు బీజేపీకి పరోక్షంగా అనుబంధంగా వ్యవహరించిన సభ్యులు ఉన్నారు. ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూట ర్, బీజేపీ నేత ఉజ్వల్ దేవరావు నికం, కేరళకు చెందిన బీజేపీ నేత సి. సదానందన్ మాస్టర్, మాజీ దౌత్యవేత్త హర్ష వర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారిణి డాక్టర్ మీనాక్షి జైన్ ఉన్నారు. నామినేటెడ్ సభ్యులతో కూడిన జాబితాను హోం మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఎ)లోని క్లాజ్ (3) కింద రాజ్యసభకు నలుగురు సభ్యులను నామినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది. సాహిత్యం, సైన్స్, కళలు, సామాజిక సేవ తదితర రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని రాజ్యసభకు నామినేట్ చేసే ప్రత్యేక అధికారం రాష్ట్రపతికి ఉంది. విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి హర్షవర్ధన్ శ్రింగ్లా అమెరికా, బంగ్లాదేశ్, థారులాండ్‌కు అంబాసిడర్‌గా పనిచేశారు. 2023లో ఇండియా జి-20 ప్రెసిడెన్సీకి చీఫ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ప్రముఖ చరిత్రకారిణి, విద్యావేత్త మీనాక్షి జైన్ భారతదేశ నాకరికత, మత వారసత్వాన్ని చాటిచెప్పేందుకు విశేష కృషి చేశారు. విద్యా రంగంలో కృషికి 2020లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ సభ్యురాలిగా పనిచేశారు. ఉజ్వల్ దేవరావు నికమ్ 26/11 ముంబాయి ఉగ్రదాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను విచారించిన ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ తరపున ముంబయి నార్త్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి వర్ష గైక్వాడ్ చేతిలో ఓటమి చెందారు. కేరళకు చెందిన బీజేపీ నేత సి. సదానందన్ మాస్టర్ త్రిసూర్‌లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వర్తించారు. 2021 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసి, ఓటమి చెందారు.

# రైలు కోచ్ లలో సీసీ కెమెరాలు

న్యూఢిల్లీ **జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ, రైల్వే శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న 74,000 రైలు కోచ్‌లలో త్వరలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తలుపుల వద్ద ఈ కెమెరాలు అమర్చనున్నారు. ఈ చర్య ప్రయాణికుల భద్రతను గణనీయంగా మెరుగుపరుస్తుందని, ప్రయాణికులను లక్ష్యంగా చేసుకునే దుండగులు మరియు ముఠాలను నిరోధిస్తుందని అధికారులు భావిస్తున్నారు.నార్తర్న్ రైల్వేలో లోకో ఇంజన్లు మరియు కోచ్‌లలో విజయవంతంగా సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం జరిగిన ఒక సమావేశంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ బిట్టూ మరియు రైల్వే బోర్డు అధికారులు లోకోమోటివ్‌లు మరియు కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ మరియు ఏర్పాటు యొక్క పురోగతిని సమీక్షించారు.ప్రతి రైలు కోచ్‌కు డోమ్ తరహా నాలుగు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో ప్రవేశ మార్గంలో రెండు కెమెరాలు ఉంటాయి. అదేవిధంగా, ప్రతి లోకోమోటివ్‌లో ఆరు సీసీటీవీ కెమెరాలు ఉంటాయి. వీటిలో ఒకటి ముందు వైపు, ఒకటి వెనుక వైపు మరియు రెండు వైపులా ఉంటాయి. లోకో యొక్క ప్రతి క్యాబ్‌లో (ముందు మరియు వెనుక) ఒక డోమ్ సీసీటీవీ కెమెరా మరియు రెండు డెస్క్-మౌంటెడ్ మైక్రోఫోన్‌లు అమర్చబడతాయి.

గంటకు 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించే రైళ్లలో కూడా మరియు తక్కువ వెలుతురు ఉన్న పరిస్థితుల్లో కూడా అధిక-నాణ్యత గల దృశ్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైష్ణవ్ రైల్వే అధికారులను కోరారు. ఇండియా ఏఐ మిషన్‌తో భాగస్వామ్యంతో, సీసీటీవీ కెమెరాల ద్వారా సేకరించిన డేటాపై కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగాన్ని అన్వేషించాలని రైల్వే మంత్రి అధికారులను ప్రోత్సహించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**ఓర్వకల్లు ప్రతినిధి (జులై 13 రిపబ్లిక్ న్యూస్)**
శకునాల గ్రామంలో ఆదివారం జడ్పీహెచ్ స్కూల్ యందు ప్రధానోపాధ్యాయు రాలు సునీత మేడం, గారి అధ్యక్షతన-2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అలనాడు గురువులను అందరిని గౌరవంగా ఆహ్వానించి వారిని దృశ్యాలువా పూలమాల మెమెంటో మరియు 10 గ్రాముల వెండితో ఘనంగా సన్మానించడం జరిగింది, అదేవిధంగా ఆనాడు వారు చెప్పిన విషయాలను స్నేహితుల యొక్క జ్ఞాపకాలను పాఠశాల విషయాలను గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది శకునాల పాఠశాలలో చదివినందుకు బ్యాచ్ తరపున తమ వంతు సహాయము అందజేస్తామని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు వేణుగోపాల క్రిష్టప్ప, పాఠశాల అభివృద్ధికి 5000 రూపాయలు అందచేస్తానని తెలియజేయడం జరిగింది గాయత్రి మేడం ప్రధాని ఉపాధ్యాయులు సైకిళ్లను అందజేస్తానని, శ్రీధర్ మూర్తి, లెక్చలర్ సైకిల్లు అందజేస్తానని, సావిత్రి పూర్వ విద్యార్థి కూడా రెండు సైకిళ్లను పాఠశాలకు విద్యార్థుల సౌకర్యం కొరకు అందజేస్తామని సమావేశంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది, వీరికి 10వ తరగతి బ్యాచ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో గురువులు, నారాయణ, అయ్యన్న, శ్రీధర్ మూర్తి, శ్యామల, పద్మావతి, మరియు పూర్వ విద్యార్థులు హరికృష్ణ, మనోహర్, భారతీ, లక్ష్మి, కోటేశ్వరావు, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లికార్జున, కట్టప్ప పుల్లయ్య, శీను తదితరులు పాల్గొన్నారు

## బనవాసిలోని ఏపీ రెసిడెన్సియల్ బాలికల స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 13)** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసిలోని ఏపీ రెసిడెన్సియల్ బాలికల స్కూల్ ని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠాశాలలో విద్యా బోధన, భోజన మరియు మౌలిక సదుపాయలు, పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ సామ్రాజ్యం తో సమావేశమైన ఎంపీ పాఠాశాలలోని పలు అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సామ్రాజ్యం పాఠాశాలలో తాగు నీటి సమస్య ఉందని ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, 7, 9 వ తరగతులకు తెలుగు, బయాలజీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరని ఆ సబ్జెక్టులకు టీచర్లను నియమించడం తో పాటు పాఠశాలలో రోడ్లు, వీధి లైట్లను ఏర్పాటు చేయాలని ఎంపీనీ కోరగా, దీని పై స్పందించిన ఆయన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

## శకునాల గని సోలార్లో సెక్యూరిటీ గార్డ్ మృతి

**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 13)**
గని గ్రామంలో వనం పల్లెసోమన్న గత మూడు సంవత్సరాల నుండి సోలార్లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు శుక్రవారం రాత్రి ఒంటిగంట సమయంలో అతను చనిపోయాడు శనివారం హృదయ విదారక సంఘటన జరిగింది సోలార్ ప్రాజెక్టులో సెక్యూరిటీగా పనిచేస్తున్న వనం పల్లె సోమన్న, విధులు నిర్వహిస్తూ మరణించడం జరిగింది అయితే తన తండ్రి ఇక లేడు అన్న సంగతి తెలియక చిన్నారులు తల్లి ఒడిలో ఆడుకుంటూ కనిపించడం అందరి హృదయాలను కలిసి వేసింది బాధ్యత కుటుంబాన్ని ప్రాజెక్టు, ఏజెన్సీ వారు సోమన్న కుటుంబానికి పెద్ద దిక్కు వెళ్ళినందువలన సోలార్ ప్రాజెక్టు, ఏజెన్సీ వారు,కుటుంబాన్ని ఆదుకోవాలని భార్య బంధువులు గ్రామస్తులు కోరుచున్నారు



## స్మార్ట్ మీటర్లు బిగించే విధానం మానుకోవాలి





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 13)** ఓర్వకల్లు మండల కేంద్రంలో స్మార్ట్ మీటర్లు బిగించే విధానానికి వ్యతిరేకంగా జులై 14వ తారీఖున ఓర్వకల్లు కరెంటు ఆఫీస్ ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పిలుపు, ఆదివారం ఓర్వకల్లు, నన్నూరు, గుట్టపాడు ,కొంతలపాడు, గ్రామాలలో స్మార్ట్ మీటర్లను ఇండ్లకు బిగించే విధానాన్ని మానుకోవాలని కరపత్రాల పంపిణీ మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న పార్టీ మండల కమిటీ సభ్యులుఎస్ మధుసూదన్ ,వి సుధాకర్, మద్దిలేటి ,రామకృష్ణ, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి సంవత్సరం లోపల నే 15 వేల కోట్లకు పైగానే ప్రజలపై ట్రూ ఆఫ్ చార్జీల పేర్లతో భారాలను మోపారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రచారం సందర్భంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చారు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు ను మరియు ట్రూ ఆఫ్ చార్జీల పేర్లతో వేస్తున్న భారాలను తగ్గిస్తామని అన్నారు కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట మార్చి గత ప్రభుత్వం విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా కుటుంబ ప్రభుత్వం స్పందించి తక్షణమే స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని రద్దుచేసి ట్రూ ఆఫ్ చార్జీల పేర్లతో వేస్తున్న భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు శివన్న మధు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల హక్కుల కోసం ఉధృత పోరాటాలు..

**: అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాడండి. -:సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయండి..**

**: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య.**









**నందికొట్కూరు, జులై 13, (రిపబ్లిక్ న్యూస్) :**
నందికొట్కూరు నియోజకవర్గం లో రాజకీయాలను పరిచయం చేసిన జండా ఎర్రజెండా అని పేద ప్రజల కోసం అనేక త్యాగాలు చేసిన చరిత్ర ఉందని నందికొట్కూరు లో మొట్ట మొదటి ఎమ్మెల్యే చంద్ర పుల్లారెడ్డి యాలూరు స్వామి రెడ్డి కొండయ్య తదితర అమరవీరుల ఆశయ సాధన కోసం పేద ప్రజల హక్కుల కోసం మరిన్ని పోరాటాలు ఉధృతం చేయాలని సమస్య ఎక్కడుంటే అక్కడ ఎర్రజెండా చేతబట్టి ప్రశ్నించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య పిలుపునిచ్చారు ఆదివారం జూపాడుబంగ్లా మండల సిపిఐ మహాసభ శ్రీను అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగాహాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు జండావిష్కరణ చేశారు అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య కె రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ .రంగ నాయుడు లు మాట్లాడుతూ నిరంతరం ప్రజల హక్కుల కోసం అధికారం ఉన్నా లేకున్నా ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సిపిఐ ఉంటుందని వారన్నారు. నంద్యాల జిల్లాలో రాజకీయ నాయకులు అరాచకాలకు నిలయంగా మారారని ప్రజా సమస్యలను వదిలి తమ స్వార్థ రాజకీయాలను ఉపయోగించుకుంటూ అక్రమ సంపాదనకు నాంది పలికారన్నారు ఈ ప్రాంతంలో శ్రీశైలం నీటిమలు గురైన బాధితులకు కనీసం ఉద్యోగాలు ఇచ్చిన పరిస్థితి లేదని ఎన్ని పోరాటాలు చేసిన స్పందించడం లేదన్నారు నందికొట్కూరు నియోజకవర్గం లో నిరుద్యోగం రూపుమాపేందుకు తంగడంతో ఫారమే అభివృద్ధి దిక్కని అలాంటి ఫారాన్ని వదిలిపెట్టి అడవిని తలపించేలా చేశారని వారు విమర్శించారు ఎంతో ఆర్భాటంగా గతంలో ఉన్న సీఎం చంద్రబాబు గారు జైన్ కంపెనీ ప్రారంభించి ఇంతవరకు జైన్ పరిశ్రమను పట్టించుకోలేదన్నారు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఏమాత్రం చేయకుండా ప్రజారార్భాటాలతో ప్రజలను మోసం చేసే రీతిలోలో పరిపాలన సాగిస్తుందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పిదాలను మీ ప్రభుత్వం కొనసాగిస్తుందని పేద ప్రజల పక్షాన ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని వారు విమర్శించారు రోజుకు రాష్ట్రంలో నిరుద్యోగత పెరిగిపోతుంది తప్ప తగ్గిపోవడం లేదని రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర అందడం లేదని ఉపాధి కూలీలు ఇతర ప్రాంతాలకు వలస బాట పట్టారని వారు విమర్శించారు. జూపాడు బంగ్లా మండలం అనేక పోరాటాలకు సిపిఐ నాంది పలికిందని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని వారన్నారు 1634 ఎకరాల బుములను అభివృద్ధి చేసేంతవరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని వారన్నారు నందికొటకూర్ నియోజకవర్గంలో అజెండా రాబోయే రోజుల్లో బాగా వేస్తుందని వారన్నారు ఆ విధంగా ప్రజల్లో చేరువై మరిన్ని పోరాటాలు ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ జిల్లా నాయకులు రఘురాం మూర్తి, రమేష్ బాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రజిత ఆత్మకూరు మండల కార్యదర్శి ప్రతాపు కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకట శివుడు శాంధువులలో మండల నాయకులు నరసింహ, దివాకర్, శ్రీరాములు , వీరస్వామి, ఎసన్న, స్వామన్న, శ్రీనివాసులు, చంద్రశేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 13)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను కర్నూలు పోలీసుల తనిఖీ










**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 13)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ టౌన్ లో మహిళలు, విద్యార్థుల పట్ల ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూల్ డిఎస్పి జె .బాబు ప్రసాద్ ఆదివారం తెలిపారు.కర్నూల్ డిస్పీ జె. బాబు ప్రసాద్ కర్నూల్ టౌన్ లో సిఐ లు ఓ.మహేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో 11 మఫ్టీ పోలీసు బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ఆకతాయిలు అసభ్య ప్రవర్తనతో ఈవ్ టీజింగ్ కు పాల్పడినట్లయితే, అట్టి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందన్నారు.కర్నూలు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టల్స్, షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్, తదితర పరిసర ప్రాంతాలలో యాంటీ ఈవ్ టీజింగ్ మఫ్టీ పోలీస్ బృందాలు తనిఖీ చేశాయి.ఈవ్ టీజర్స్ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఉమెన్ హాస్టల్స్, కళాశాలలు, పాఠశాలల బాలికల వసతి గృహాలలో విద్యార్థినిలకు అవగాహన చేస్తున్నారు. యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో, విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే లక్ష్యంతో యాంటి ఈవ్ టీజింగ్ బీట్స్ పనిచేస్తున్నాయని కర్నూల్ డిఎస్పి జె. బాబు ప్రసాద్ తెలిపారు.ఎక్కడైనా మహిళలకు, విద్యార్థినిలకు సమస్యలు ఉన్నట్లయితే డయల్ 112 కి కాల్ చేసి నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి %బాబా% యాప్ లేదా శక్తి వాట్సప్ 7993485111 నెంబర్ కి మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈరోజు కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లారెడ్డి కళాశాల వద్ద ఈవ్ టీజింగ్ కు పాల్పడిన ఆకతాయిలను ఎస్ఐ సురేష్ కౌన్సిలింగ్ చేశారు.





# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బింగించరాదు

## ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాల్సిందే

## సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి

## సిపిఎం ఆధ్వర్యంలో నగరంలో పలు అపార్ట్‌మెంట్‌లో ప్రచారం

## విద్యుత్ భారాలపై యజమానులకు అవగాహన



**అనంతపురం, విద్యుత్, జులై 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** విద్యుత్ వినియోగదారులకు భారాలు మోపే చర్యల్లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్‌లు అమర్చే చర్యలు తక్షణమే ఉప సంహరించాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ఉదయం నగరంలోని పలు అపార్ట్‌మెంట్‌ల యజమానులను కలిసి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రజలపై పడుతున్న భారాలను తెలియజేస్తూ కరపాత్రాలను అందజేశారు. సాయంత్రం ఇందిరా నగర్‌లో ఇంటింటికి తిరిగి కరపాత్రాలు పంపిణి చేశారు. స్మార్ట్ మీటర్ వద్దు%-% ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేసేలా కరపత్రాల్లో క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ నివాస గృహాలకు, అపార్ట్‌మెంట్‌లకు స్మార్ట్ మీటర్‌లు బిగించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. స్మార్ట్ మీటర్‌లు బిగిస్తున్న వారు అదానీ కంపెనీ ఉద్యోగులే అయినప్పటికీ అపార్ట్‌మెంట్ వాళ్లమంటూ ప్రజలను మభ్యపెట్టి స్మార్ట్ మీటర్లు బలవంతంగా బిగించి వెళు తున్నారని, పైగా రూ.300 చొప్పున డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని తెలిపారు. తొలుత ప్రభుత్వ కార్యాలయాలకు, ఆ తరువాత కమర్షియల్ కనెక్షన్‌ల (పరిశ్రమలు, షాపులకు) బించారని తెలిపారు. ఇప్పుడు నివాస గృహాలకు బిగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్‌లు అమర్చిన షాపు యజమానులకు కొన్ని చోట్ల వస్తున్న బిల్లులను చూసి గుండెలు బాదుకుంటున్నారని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణకు అప్పగించడంతో

ముందస్తు చర్యగా స్మార్ట్ మీటర్‌లు బిగిస్తున్నారని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి స్మార్ట్ మీటర్‌ల ఏర్పాటును వ్యతిరేకించాలన్నారు. లేకపోతే పోస్ట్ విధానంలో వినియోగిస్తున్న విద్యుత్ సేవలు ప్రీ పెయిడ్ విధానంలోకి మార్చి ప్రజల నెత్తిన గుదిబండగా భారం మోపుతారని తెలిపారు. సెల్‌ఫోన్‌ను ఎలా రీ చార్జి చేసుకుని వినియోగిస్తున్నామో అదే తరహాలో భవిష్యత్‌లో విద్యుత్ సరఫరా కావాలంటే ముందస్తుగా రీచార్జి చేసుకునే దుస్థితిని పాలకులు తీసుకొచ్చేందుకు సిద్దమయ్యారని తెలిపారు. కావున శాంతియుతంగా ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదులు చేయాలన్నారు. అప్పటికీ ఆపకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. ఎన్నికల్లో కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్‌లు పగులగొట్టి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలన్నారు. ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలన్నారు. సెకీ ఒప్పందాలు రద్దు చేయాలన్నారు. అపార్ట్‌మెంట్ వాసులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కరపత్రాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా ముఖ్యమంత్రికి ఫిర్యాదులు చేశారు. ఐక్యమత్యంతో విద్యుత్ భారాలను తిప్పి కొట్టాలని వారు కోరారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై అవగాహన కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఇర్ఫాన్, ఎర్రిస్వామి, లక్ష్మినారాయణ, లక్ష్మినరసమ్మ, వరలక్ష్మి, నారాయణ, నాగేంద్ర, బుల్లె రాజు, మోహన్, వెంకటేష్, అంజి, అపార్ట్‌మెంట్ యజమానులు, తదితరులు సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.



# చిత్తూర్ గుడిపాలా లోయలోకి దూసుకెళ్లిన కంటైనర్



**గుడిపాల మండలం 13 జులై ( రిపబ్లిక్ న్యూస్ ) :** చిత్తూరు జిల్లా కేంద్రం నుండి వేలూరు వైపుగా చిత్తూర్ వెల్లోర్ హైవే పై వెళు తున్న కంటైనర్ బండి గుడిపాల మండలం పానాటూరు వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో తూత్తుకుడికి చెందిన డ్రైవర్ సతీశ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు



# దిమ్మగుడిలో 30 ఏళ్ల తర్వాత మొహర్రం

## పోలీసుల చొరవతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న గ్రామస్తులు

## ప్రశాంతతే ధ్యేయంగా పటిష్ట బందోబస్తు చర్యలు

## కృతజ్ఞతలు తెలియజేసిన దిమ్మగుడి గ్రామ ప్రజలు



**అనంతపురం,పెద్దవడుగూరు,జులై 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** మండలంలోని దిమ్మగుడి గ్రామంలో 1996 సంవత్సరంలో మొహర్రం సందర్భంగా జరిగిన అల్లర్ల నేపథ్యంలో అప్పటి నుండి నేటి వరకు దిమ్మగుడి గ్రామ ప్రజలు మొహర్రం పండుగను నిర్వహించలేదు. గ్రామంలో మొహర్రం పండుగ జరుపాలని గ్రామ పెద్దలు నిర్ణయించి పోలీస్ లను సంప్రదించారు.తాడిపత్రి ఏఎస్పీ దిమ్మగుడి గ్రామాన్ని సందర్శించి గ్రామసభ నిర్వహించారు. అనంతరం గత 10 రోజులగా ఎస్.ఐ, సీఐలు పలుమార్లు అన్ని సామాజిక వర్గాల వారితో చర్చలు జరిపి, గ్రామ కట్టుబాట్ల ప్రకారం ఎటువంటి గొడవలు లేకుండా మొహరం పండుగను జరుపుకోవాలని తెలియజేశారన్నారు.శాంతి భద్రతలకు విగాతం కలుగకుండా గ్రామ పెద్దలను బైండ్ ఓవర్ చేసినామన్నారు. పీర్ల చావిడిలోకి అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించామన్నారు.తాడిపత్రి ఏఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్ట్ ఏర్పాటు చేసి గ్రామంలో చిన్న సరిగెత్తు, పెద్దసరిగేత్తు, జలది రోజు పీర్ల ఊరేగింపు లో ఎటువంటి అల్లర్లు జరగకుండా బందోబస్ట్ ఏర్పాటు చేసామన్నారు.జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండల పోలీసు యంత్రాంగం చొరవతో 30 సంవత్సరాల తరువాత ఆదివారం దిమ్మగుడి గ్రామంలో ఘనంగా మొహరం పండుగను నిర్వహించారు. 30 సం ల తర్వాత గ్రామస్తులు అందరూ ఐకమత్యంగా మొహర్రం జరుపుకొన్నందుకు గ్రామస్తులను ఏఎస్పీ అభినందించారు.

# వారం రోజుల్లో డంపింగ్ యార్డ్ పనులు ప్రారంభం...

## రాజీవ్ కాలనీ నుంచి గుత్తి రోడ్డుకు లింక్ రోడ్డు వేస్తాం...

## 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించబోతున్నాం... అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్





**అనంతపురం, కార్పొరేషన్,జులై 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** 30 ఏళ్లుగా రాజీవ్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డంపింగ్ యార్డ్ సమస్యకు వారం రోజుల్లో పరిష్కారం చూపించబోతున్నామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గపాటి ప్రసాద్ తెలిపారు. రాజీవ్ కాలనీలో ఆయన ఇవాళ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా తల్లివందనం పథకం తల్లుల అకౌంట్లకు అందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఇంట్లో ఎంత మంది ఉన్నా అందరికీ వస్తోందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అన్న కాంటీన్ల వలన సమయానికి తమకు ఆహారం దొరుకుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటితో కొందరు కూలీలు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో నాయకులు రాజీవ్ కాలనీని పూర్తిగా విస్మరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ విద్యుత్ సమస్యను పరిష్కరించ మన్నామన్నారు. డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా చెత్త తరలిస్తున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ ని కూడా అక్టోబర్ 2 నాటికి తరలిస్తామన్నారు. వారం రోజుల్లో ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. గుత్తి రోడ్డు నుంచి రాజీవ్ కాలనీకి లింక్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో రాజకీయ కక్షతో అన్న క్యాంటీన్లను మూసివేయించారని దీని వలన ఎంతో మంది కూలీలు, పేద వర్గాల వారు ఇబ్బందులు పడ్డారన్నారు. అందుకే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్లు తెరిపించామన్నారు. నగరంలో డంపింగ్ యార్డ్ తో పాటు డ్రైనేజీ, నడిమివంక, మరువ వంకల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక మొహారం



**అనంతపురం, కల్చరల్, జులై 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నగరంలోని రైల్వే స్టేషన్ దగ్గర శ్రీనివాస్ నగర్ లో ఉన్న లాల్ మఖానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మొహరం ఉత్సవాలకు ఏర్పాట్లను పూర్తి చేశారు. జూన్ 28 న శనివారం ఇమామ్ ఖాసీం స్వామి, ఇమామ్ హుస్సేన్ స్వామి, ఖాదర్ వల్లి స్వాముల పెట్టి మెరవన నిర్వహించి, మరుసటి రోజు ఆదివారం ఉదయం పీర్లను భక్తుల దర్శనం కోసం లాల్ మఖానంలో కొలువు దీర్చారు. భక్తులు పీర్లకు చక్కెర చదివింపులు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.మొహరం ఉత్సవాలలో భాగంగా చిన సెరిగత్తు, పెద్ద సరిగెత్తు లను భక్తులు జరుపుకుంటారు.సాయంత్రం అగ్నిగుండాన్ని వెలిగిస్తారు. రెండు వారాలపాటు అగ్నిగుండం వెలిగించి ఘనంగా మొహరం వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం పీర్ల అగ్నిగుండం ప్రవేశం చేస్తామని గౌసుల్లాషా (సెక్షావలి ) తెలిపారు.





# పట్టు విడువని విక్రమార్క్ భ్రమరాంబ దేవి...

## గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లపై టార్గెట్ రీచ్ అయినట్లేనా ... ?.





**అనంతపురం జిల్లా, ప్రతినిధి, జులై 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** రీ కౌన్సిలింగ్ పకడ్బందీగా జరిగింది. అయినా అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. గతంలో కొంతమందికి కోరుకున్న స్థానాలు వచ్చాయి. అయితే ప్రస్తుతం కౌన్సిలింగ్ లో వారి అంచనాలు తారుమారయ్యాయి. మొదటి కౌన్సెలింగ్ నిర్వహణపై ఆరోపణలు వెల్లు వెత్తాయి. తదుపరి రెండో కౌన్సిలింగ్ అధికారుల ప్రోత్భల్యంతో డిఎంహెచ్ఓ పట్టుబట్టి మరీ ఆదివారం వెబ్ రీ కౌన్సిలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు ఏడు వందల మందికి పైగా వెబ్ కౌన్సిలింగ్ లో పాల్గొన్నట్లు సమాచారం. గ్రేడ్3 ఏఎన్ఎమ్ ల పోస్టులకు సంబంధించి గత కౌన్సిలింగ్ లో అవకతవకలు జరిపి దాదాపు 320 మంది చచివాలయ గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లతో పది లక్షలకు పైగా భారీ మొత్తాన్ని డిఎంహెచ్ఓ వసూలు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. అయినవారికి ఆకుల్లో కానీ వారికి కంచాల్లో అన్నట్లుగా తొలివిడత కౌన్సిలింగ్ జరిగింది.కోరుకున్న వారికి కోరుకున్న స్థానాలు ఇచ్చి అంతర్గతంగా గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ ల వారికి ఉన్నతాధికారిగా ఉన్న జిల్లా వైద్యాధికారి వ్యవహరించే తీరు ఇదేనా అని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిఎంహెచ్ఓ పై విమర్శలు గుప్పిస్తున్నారు. జిల్లా వైద్యాధికారిగా ఒక ఉన్నత స్థాయిలో ఉండి గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లకు సపోర్ట్ చేయాల్సిన అవసరం ఏముంది.గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లపై, గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లకు వైర్యం పెరిగే విధంగా కౌన్సింగ్ లో డిఎంహెచ్ఓ వ్యవహరించిన తీరు బట్టబయలైంది. సచివాలయ ఏఎన్ఎమ్ ల ఆందోళనతో ఆదివారం డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.డిఎంహెచ్ఓ కార్యాలయం గేట్లకు తళాలు వేసి కౌన్సిలింగ్ చేపట్టిన డిఎంహెచ్ఓ భ్రమరాంబ దేవి పై సచివాలయ ఉద్యోగులు భగ్గుమన్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లకు వెబ్ కౌన్సిలింగ్ భయాందోళనకు గురి చేసింది. రీ కౌన్సిలింగ్ ఆపాలని నిర్ణయించినా ... డీఎంహెచ్ఓ దెబ్బకు గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లు పలాయనం చిత్తగించారు. లోపాయికారంగా డిఎంహెచ్ఓ కనుసన్నల్లోనే రీ కౌన్సిలింగ్. దీంతో పట్టు విడవని విక్రమార్క్ దేవి అని పలు రకాల విమర్శలు జిల్లావ్యాప్తంగా వినిపిస్తున్నాయి. దీంతో డిఎంహెచ్ ఓ గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లపై టార్గెట్ రీచ్ అయినట్లేనని తెలుస్తోంది. అనంతరం కలెక్టర్ జోక్యం చేసుకొని ఏఎన్ఎమ్ ల కౌన్సెలింగ్ లో అవకతవకలు, అక్రమాలు జరిగితే సహించనని డిఎంహెచ్ఓ ఈ.బి దేవికి హెచ్చరికలు జారీ చేశారు.అనంతపురంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఆన్ లైన్ ద్వారా జరుగుతున్న ఏఎన్ఎమ్ ల రీ కౌన్సెలింగ్ ప్రక్రియను ఆదివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు.పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలని డి.ఎం.అండ్.హెచ్ ఓ డాక్టర్ ఈబీ దేవి సహా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవడంతో రీ కౌన్సెలింగ్ ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చిందని చెప్పవచ్చు. డిఎంహెచ్ఓ వసూలు చేసిన పది లక్షల రూపాయల భారీ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ నిగ్గు తేల్చాల్సిందే ... ?.డిఎంహెచ్ఓ కౌన్సిలింగ్ వ్యవహార శైలిపై కలెక్టర్ స్పందించిన తీరు సచివాలయ ఏఎన్ఎమ్ ల ప్రధాన సమస్య తీరే అవకాశం ఉందా. వేచి చూడాల్సిందే ...

# అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి

**బుద్ధిని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి**

**ఈనెల 28న మదనపల్లిలో దక్షిణాది రాష్ట్రాల ఇండియా కూటమి నాయకులతో జైల్ భరో నిర్వహిస్తాం**

**రాయచోటి ప్రజా సంఘాలు పిలుపు**



**రాయచోటి 13 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**

తధాగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి నిందితులపై దేశ ద్రోహం నమోదు చేసి,కుల వివక్షతో బౌద్ధులను అవమానించి - దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి , బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎస్పీ ని సస్పెండ్ చేయాలని రాయచోటిలో ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నేడు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో సిపిఐ కార్యాలయం లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు అధ్యక్షతన పలు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి టి .ఈశ్వర్ , పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి రవిశంకర్ ,భారతీయ అంబేద్కర్ సేన కేంద్ర కమిటీ సభ్యులు కె. వి రమణ, బహుజన సేన వ్యవస్థాపకులు శ్రీ చందు లు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకి శెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై ఇటీవల గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాద ఉద్ఘటనపై సకాలంలో మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించకుండా కేసును నీరుగాచేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పిటీఎం శివప్రసాద్ మరియు బౌద్ధులు శాంతియుతంగా దమ్మ దీక్ష చేస్తుండడంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అప్రజాస్వామికంగా వ్యవహరించి బుద్ధుని తల నరికి, తల -మొండెం వేరు చేసిన మతోన్మాదుల్ని గుర్తించి, అరెస్టు చేయడం పక్కన పెట్టి, బుద్ధుని తల నరికిన ఉన్మాదంపై నరోడ్డుకు సంబంధం లేకుండా శాంతియుతంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయడానికి పెద్ద సంఖ్యలో పోలీసులను పంపించడాన్నీ వీరు తప్పు పట్టారు . దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి, దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలు ఇవ్వడం దీంతో రెచ్చిపోయిన పోలీసులు శివప్రసాద్ గారిని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించి శివప్రసాద్ పట్ల దురుసుగా ప్రవర్తించగా ఆయన అస్వస్థతకు లోనై గుండెపోటు రావడంతో కనికరం కూడా లేకుండా వారిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామీక చర్య అని వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పిటిఎం శివప్రసాద్ కోలార్ ఆసుపత్రి లో హార్ట్ సర్జరీ చేసుకున్నారు.శివ ప్రసాద్ అనారోగ్య సమస్యకు పోలీసు డిపార్ట్మెంట్ నైతిక బాధ్యత వహించి ప్రజా ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వీరు కోరారు. అన్నమయ్య జిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌర హక్కుల్ని గాలికొదిలేసి, తన సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారని ,ఏ జిల్లాలోనూ లేని అప్రజాస్వామిక విధానాలు ఇక్కడ అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుండడంతో ఎస్పీ అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించినందుకు దళితులపై ఆయన ఆగ్రహం పెంచుకొని , బౌద్ధ విశ్వాసులపై స్థానిక పోలీసుల ద్వారా తప్పుడు కేసులు కట్టించి భౌతికంగా హింసించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మదనపల్లి పట్టణంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమా వలవన్ తో పాటు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని ఇండియా కూటమి మంత్రులు, ఎంపీలు హాజరవుతున్నారని కావున జిల్లాలోని ప్రజాస్వామిక వాదులు , బహుజన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు .

పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు వంగిమల్ల రమణ , లాయర్ రెడ్డయ్య ,బాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం .వి రమణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు పద్మావతి, బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్ , బంజారా సంఘం జాతీయ నాయకులు శంకర్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌస్ బాషా, రజక సంఘం జిల్లా నాయకులు రమేష్, శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సుధీర్, విద్యార్థి నాయకులు కోటేశ్వరరావు లు మాట్లాడుతూ ఈనెల 28న చలో మదనపల్లి జరిగే జైల్ భరో కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

# కోట శ్రీనివాసరావుకు మృతికి ఘన నివాళి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర మహిళా కార్యదర్శి నందిరాజు కల్పన నందిగామ లోని వారి కార్యాలయంలో ప్రముఖ సినీనటులుకోట శ్రీనివాసరావు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఎన్నో విలక్షణ మైన పాత్రలలో, ఆకట్టుకునే నటనతో తెలుగుతో పాటు అనేక భారతీయ భాషలకు చెందిన ప్రేక్షకాభిమానాన్ని సంపాదించుకున్న ఆయన, సహజ సిద్ధమైన హావభావాలు, పాత్రకు తగిన వాక్చాతుర్యంతో భారతీయ చలనచిత్ర సీమలో తనదైన ముద్ర వేశారు. తెలుగు భాష పట్ల వారికున్న అభిమానం, భాష పై వారికున్న పట్టు ప్రత్యేకమైనవి. పాత్రకు తగిన విధంగా చక్కని విరుపులతో, మాండలిక పదాలతో వారి సంభాషణలు మంత్రముగ్ధుల్ని చేస్తాయి. నటునిగానే కాకుండా, భారతీయ జనతా పార్టీ నుంచి శాసనసభ్యునిగా కోట శ్రీనివాసరావు అందించిన సేవలు అమూల్యమైనవి. భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం సహా, చలనచిత్ర రంగంలో వారు అందుకున్న అవార్డులు ఆయన నటనా వైదుష్యానికి తార్కాణాలని,కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభి మానులకు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు, జ్యోతి, నాగలక్ష్మి, సాయి, కన్నా, మేఘన, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**

ఈ నెల 14వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను **Meekosam.ap.gov.in** వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## కృష్ణాపూర్ గ్రామంలో GMR ఫౌండేషన్ చైర్మన్ గుట్టపు మచ్చేందర్ జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడు నియోజకవర్గ కల్హేర్ మండల కృష్ణాపూర్ గ్రామంలోనిరుపేదల ఆపద్బాంధవుడు మన వెన్నంటే ఎప్పుడు అన్నా అంటే నేనున్నా అని ధైర్యాన్నిచ్చే మన టైగర్ %GMR% ఫౌండేషన్ చైర్మన్ గుట్టపు మచ్చేందర్ జన్మదిన వేడుకలను కల్హేర్ మండల్ కృష్ణాపూర్ గ్రామంలో ఘనంగా నాయకులు యువత కలిసి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, %BRS% పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, కుసంగి లక్ష్మయ్య,ఆకుల శ్రీధర్,ఆకుల శ్రీకాంత్,జామిగి ఏసు,హౌసుల గణేష్ చారి,కరీం సాబ్, జముల ప్రశాంత్,మంగలి శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,జమ్ల సంగమేశ్వర్,జమ్ల పండరి, మల్దొడ్డి అకిల్,రాజా గౌడ్,మల్దొడ్డి రమేష్, రాజు పాటిల్,బల్లెపు గోపాల్, బ్రహ్మయ్య చారి,షాదుల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరాం ధనంజయ (చినబాబు) పుట్టినరోజు వేడుకలు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 13(రిపబ్లిక్ న్యూస్)**



అప్పటికి ఎప్పటికీ యూత్ ఐకాన్ యువనేత/శ్రీరాం ధనంజయ (చినబాబు) పుట్టినరోజు వేడుకలు జగ్గయ్యపేట పట్టణంలో ఎంతో ఉత్సాహభరితంగా, సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.
చినబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టి ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా చినబాబు అభిమానులు లొల్ల గోపి, బింగి నవీన్ లు సమకూర్చిన ట్రై సైకిళ్లను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తనయుడు లిశ్రీరామ్ కృష్ణ పవన్ ముఖ్యఅతిథిగా హాజరై, దివ్యాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ చేశారు. అలాగే జగ్గయ్యపేట బస్టాండ్ ఆవరణలో, షేర్ మహమ్మద్ పేటనేత వీర కృష్ణ ఆధ్వర్యంలో పేదల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో పలు వందల మంది లబ్ధిదారులకు ఆహారాన్ని అందించారు. అదే విధంగా, హైదరాబాద్‌లోని అనాధాశ్రమం లో, గాలం కోటి ఆధ్వర్యంలో అనాథ చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి, వారికి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ మానవతా కార్యక్రమం పిల్లల ముఖాల్లో ఆనందాన్ని నింపింది. అదే విధంగా, చిల్లకల్లు గ్రామానికి చెందిన చినబాబు వీరాభిమాని పల్లెపు. రాము ఈరోజు హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ద్వారా, తన సొంత ఖర్చుతో ప్రత్యేకంగా తయారు చేయించిన 100 ఆహార పదార్థాల ప్యాకెట్లను అనాధ పిల్లలకు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా "అన్నదాత సుఖీభవ" అనే భావనకు ప్రామాణికంగా నిలిచారు. ఈ సేవా కార్యక్రమాలన్నీ యువనేత శ్రీరామ్ ధనంజయ (చినబాబు) జన్మదినాన్ని మరింత అర్థవంతంగా, హృద్యంగా మార్చాయి. అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ సందర్భంగా చినబాబుకి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు.సమాజానికి సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువనాయకునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో పేరం సైదేశ్వర రావు, ఇర్రి నరసింహారావు, సాగెపు బుజ్జిబాబు, పూసల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, నాయిని రజిని మరియు దివ్యాంగ కమిటీ సభ్యులు వడ్డేపూడి ఉమామహేశ్వర రావు, గోనే విజయలక్ష్మి, కొండపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ తీరాన కుంచెతో కోటి భావాలు

**- ఉత్సాహంగా ఫ్లోర్ పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు**

**- వైబ్రెంట్ విజయవాడకు ఈ అడుగే గొప్ప స్ఫూర్తి**

**- హరిత బెరం పార్కులో ప్రతి వారం సృజనాత్మక కార్యక్రమాలు**

**- పర్యాటక ప్రాంతాల్లోనూ వినూత్న కార్యక్రమాలు**

**- ప్రజలు, పర్యాటకులు పెద్దఎత్తున భాగస్వాములు కావాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హరిత బెరం పార్కు కృష్ణా తీరంలో జరిగిన ఫ్లోర్ పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల్లో 300 మందికి పైగా యువత, చిన్నారులు పాల్గొని. తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, పీ4 (ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం) విధానం, సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, స్వచ్ఛంధ్ర, సేవ్ వాటర్, రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్, హరితాంధ్ర అంశాల్లో వేసిన వర్ణ చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తమ చిత్ర కళా నైపుణ్యాన్ని వెలికితీసి ప్రజలను జాగ్రత్తం చేసేలా వేసిన చిత్రాలు, కొత్త శోభను సంతరించుకున్న కృష్ణా తీరం స్ఫూర్తి వైబ్రెంట్ విజయవాడకు తొలి అడుగు అని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల్లో కనిపించిన ఉత్సాహంతో విజయవాడ గెలిచిందని.. ఈ విజయం అందించిన ఉత్సాహంతో ప్రతివారం హరిత బెరం పార్కులో సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఫొటోగ్రఫీ, యోగా, స్విమ్మింగ్. ఇలా వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తామని. వీటిలో నగర ప్రజలు, పర్యాటకులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవానీ ఐలాండ్‌లో బర్డ్స్ ఫొటోగ్రఫీ పోటీలు కూడా నిర్వహిస్తామన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమేనని ఈ పోటీల్లో పాల్గొనడమే ప్రధానమని పేర్కొన్నారు. జిల్లాలోని పవిత్ర సంగమం, కొండపల్లి ఖిల్లా, గాంధీహిల్స్ తదితర పర్యాటక ప్రాంతాల్లోనూ వివిధ రకాల థీమ్స్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సెలవు రోజులను చిన్నారులు సద్వినియోగం చేసుకొనేలా వారిలో మంచి ఆలోచనలు వచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ మంచి ఆలోచనల ఆహ్లాదకర వాతావరణం స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు ఉపయోగపడతాయన్నారు. కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2024 పురస్కారాల్లో విజయవాడ నగరం సూపర్ స్వచ్ఛతా లీగ్ అవార్డును గెలుచుకున్నందుకు నగర ప్రజలకు, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బందికి అభినందనలు తెలియ జేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం మాట్లాడుతూ చిన్నారులు, యువత పర్యావరణం, జల వనరులు, కాలుష్య దుష్పరిణామాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతివారం వివిధ రకాల ఇతివృత్తాలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. విజయవాడకు సూపర్ స్వచ్ఛతా లీగ్ పురస్కారం లభించడానికి ప్రతిఒక్కరి కృషి కారణమని తెలిపారు.

**పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం:**

పెయింటింగ్, డ్రాయింగ్ పోటీల విజేతలకు కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఫ్లోర్ పెయింటింగ్ విభాగంలో స్వర్ణాంధ్ర విజన్ బి సేవ్ వాటర్ పెయింటింగ్‌తో జి.తనూజ మొదటి స్థానంలో నిలిచి రూ. 10 వేల నగదు బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ద్వితీయ బహుమతి (రూ. 7,500)ని పి.యామినీ విశాల, తృతీయ బహుమతి (రూ. 5,000)ను వి.జశ్వంతి, నాలుగో బహుమతి (రూ. 3,000)ని ఎం.సురేష్ పొందారు. ఫ్లోర్ పెయింటింగ్‌లో ఎల్.శ్వేత, పి.రచన, వి.అనురాధ, కె.హవీలా జెన్నీ, బి.రోహితలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.
- డ్రాయింగ్ పోటీల్లో ఎంఎస్ వైష్ణవ్య తొలి బహుమతి అందుకోగా రెండు, మూడు, నాలుగో స్థానాల్లో రాహిల్ జయాన్, జి.భావ్యశ్రీ , లక్ష్ జైన్ నిలిచారు. టి.క్రిష్, జి.ఇషికా కృష్ణన్, జి.ఆధ్వి, సాక్షం సుతార్, రామిరెడ్డి జశ్వితలు ప్రోత్సాహక బహుతులు అందుకున్నారు.

# అసంఘటిత కార్మికులకు,ఉద్యోగులకు అండగా కాంగ్రెస్

## కేకేసి యం.యం.డి.ఇమామ్, రాష్ట్ర కార్యదర్శి






**అనంతపురం, కార్పొరేషన్, జులై 13 ( రిపబ్లిక్ న్యూస్ ) :** విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో (కేకేసి) రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అసంఘటిత కార్మికులు,ఉద్యోగుల మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి, షేక్ సైదా, విజయవాడ నగర అధ్యక్షులు నరహరి శెట్టి తదితరులు హాజరయ్యారు. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్ళి ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, కేకేసి రాష్ట్ర అధ్యక్షులకు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ కేకేసి విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు అండగా నిలుస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మేలును ప్రతి ఒక్కరికి కేకేసి ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అన్ని కమిటీలను వీలయినంత త్వరగా పూర్తి చేయాలన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్యే, యం.పి.లుగా మంచి అవకాశాలను అందిస్తుంది. అందుకు అనుగుణంగా పని చేయాలన్నారు. అనంతరం కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేకేసి అనగా కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కార్మికులకు పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చేలా ఉద్యమిస్తూ అసంఘటిత కార్మికులకు, ఉద్యోగులకు భరోసా నింపే దిశగా పోరాటం చేయాలన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి కమిటీలను త్వరగతిన పూర్తిచేయాలని నాయకులకు తెలిపారు.

### కార్మికుల సమస్యల పై పోరాటం చేద్దాం

కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి. ఇమామ్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా షర్మిలమ్మ ను గెలిపించుకునే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి తిరిగి కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశగా కృషి చేయాలని అందరం కలిసి సైనికుల్లా పనిచేయాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న వేల ఫ్యాక్టరీలలో కార్మికులు, కర్షకులు, శ్రామికులు ఎదుర్కొంటున్నటువంటి ఎన్నో సమస్యలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా కార్మికుల సమస్యల పై పోరాటం చేసే దశలో కాంగ్రెస్ పార్టీ నుండి లీగల్ గా సహకారం అందించాలని కోరారు. ఫ్యాక్టరీలలో, షాపింగ్ మాల్స్ లలో, షాపులలో, కంపెనీలలో, కార్యాలయాలలో పలు రంగాలలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు కలిసి కేకేసి విభాగంపై అవగాహన కల్పిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్మికుల కష్టానికి సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారాయి అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నల్ల బిల్లులను రద్దు చేసే దిశగా ఉద్యమిస్తామన్నారు. తన పై నమ్మకంతో కేకేసి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన పెద్దలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా చైర్మన్లు, నియోజక వర్గ అద్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు

# పాశమైలారం పారిశ్రామిక వాడలో ప్రమాదానికి కారణమైన
# ఎన్వీరో వేస్టేజ్ మేనేజ్మెంట్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## పరిశ్రమ యాజమానులతో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు కుమ్మక్కు కావడంతో ప్రమాదాలు

### సిగాచి పరిశ్రమ ప్రమాద దుర్ఘటన మరువకముందే మరో ప్రమాదంతో కార్మికుల్లో ఆందోళన -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్**
పాశమైలారం పారిశ్రామిక వార్డులో ఫైర్ జరిగి ప్రమాదానికి కారణమైన ఎన్విరో వేస్టేజ్ మేనేజ్మెంట్ పరిశ్రమ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల యజమానులతో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు కుమ్మకు కావడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కమిటీ కన్వీనర్ అతిమేల మాణిక్ అన్నారు.

ఈరోజు పాశమైలారం పారిశ్రామిక వాడలోని పేజ్ 3 లోగల ఎన్విరా వేస్టేజ్ మేనేజ్మెంట్ పరిశ్రమలో లారీ నుండి అన్లోడ్ చేసే సందర్భంగా ఫైర్ ప్రమాదం జరిగి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఆ ప్రాంతమంత పోగతో కమ్ముకున్నాయి.

ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాష్ మైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్ తోపాటు సిఐటియు క్లస్టర్ నాయకులు రాజు వెంకటేష్ సంతోష్ సందర్శించారు.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రమాదాలకు యాజమాన్యాల నిర్లక్ష్యం అడుగున కనిపిస్తుందని అన్నారు. పరిశ్రమ స్థాపించే టపుడు అనుమతులు ఇచ్చే అధికారులు యజమానులతో కుమ్మక్కై అవుతున్నారని, పరిశ్రమలు తనిఖీలు చేయవలసిన అధికారులు కుమ్మక్కు అవుతున్నారని దీంతో పరిశ్రమలు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్విరా వేస్టేజ్ మేనేజ్మెంట్ పరిశ్రమలో గతంలో మూడుసార్లు ప్రమాదం జరిగిందని చెప్తున్నారు. మళ్లీ ఏ రకంగా అనుమతులు ఇచ్చారని అన్నారు. ఫైర్ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి జరగలేదు కానీ పెద్ద ప్రమాదమే జరిగింది పరిశ్రమ పూర్తిగా కాలి బూడిదయింది. ఫైర్ శక్తి ఉండాలి ఫైర్ ఇంజన్లు పరిశ్రమ చుట్టూ తిరగడానికి సౌకర్యంగా ఉండాలి కానీ లేదు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమలు నిర్మించారని అన్నారు.. ఇన్స్పెక్టర్ ప్రాక్టీస్ పిసిబి ఫైర్ కార్మిక శాఖ పంచాయతీ అధికారులు యాజమాన్యాల తొక్కుమక్కు కావడం ప్రమాదాలకు కారణం అవుతున్నాయని అన్నారు యాజమాన్యాలతో కుమ్మక్కై అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పరిశ్రమలో ప్రమాదాలకు కారణం అవుతున్న ఇన్స్పెక్టర్ ప్రాక్టీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఫైర్ సేఫ్టీ కార్మిక శాఖ గ్రామపంచాయతీ అధికారులు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఇప్పటికే పరిశ్రమ కార్మికులు సిగాచి దుర్ఘటన మరువకు ముందు ఈ ప్రమాదం జరిగిందని అన్నారు.. ప్రమాదాలు పునరావృతం అవుతున్న యాజమాన్యాలకు అధికారులకు పట్టి పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.. పరిసరాల్లో ప్రమాదాలను అరికట్టాలని డిమాండ్ చేశారు

# చెన్నై రేణిగుంట రైలు మార్గంలో భారీ అగ్ని ప్రమాదం.. రైళ్ల దారి మళ్లింపు





**రేణిగుంట జూలై 13 ( రిపబ్లిక్ న్యూస్):**
చెన్నై-తిరువల్లూరు - రేణిగుంట మార్గంలో తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరు రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు ఆయిల్ ట్యాంకర్లో అగ్నిప్రమాదంకి గురవ్వడంతో మూడు ఆయిల్ ట్యాంకర్లు అగ్నికి ఆహుతి.

కుప్పం మీదుగా బెంగళూరు, చెన్నై వెళ్ళే అన్ని రైళ్లు తాత్కాలికంగా రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు .ఎక్కడికక్కడ చాలా చోట్ల రైళ్లు ఆగిపోవావడమవళ్ళ ప్రజలు ఇబ్బందులు పాలయ్యారు, కుప్పం రైల్వే స్టేషన్లో బెంగళూరు నుండి చెన్నై వెళ్ళు లాల్ల భాగ్గ సూపర్ ఫాస్ట్ రైలు ఆగిపోయింది, అలానే చెన్నై-రేణిగుంట రూట్లో నడిచే పలు రైళ్లను అధికారులు ఆదివారం దారి మళ్లించారు. మరికొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ క్రమంలో రేణిగుంట మీదగా నడిచే పలు రైళ్లను గూడూరు మీదగా దారి మళ్లించారు. నెల్లూరు మెమో, పినాకిని, పూరీ తదితర రైళ్ల ఆలస్యంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో
# బిఆర్ఎస్ దే గెలుపు

**- ప్రజలంతా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారు**
**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లె వెంకటేష్ యాదవ్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 13 ( రిపబ్లిక్ న్యూస్)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో, ఆయన మార్గదర్శకాలతో బిఆర్ఎస్ కార్యకర్తలంతా సమిష్టిగా కృషిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి వెల్గటూర్ మండల బారాస యువజన విభాగం మాజీ మండల అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. అమలుకు సాధ్యం కానీ మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలంతా గమనిస్తున్నారని, కాంగ్రెస్ కు ఓటు వేసి చారిత్రాత్మక తప్పిదం చేశామని మదన పడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ ప్రజలంతా బిఆర్ఎస్ వైపు ఎదురుచూస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుదామని ప్రజలంతా ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలన గురించి, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ మరింత చైతన్యవంతులను చేసి, రాబోయే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అంతా కృషి చేయాలని అన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం చేస్తూ, మీనమేషాలు లెక్కిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మహిళలు, రైతులు, విద్యార్థులు, యువకులతో పాటు ఏ ఒక్క వర్గం కూడా సుముఖత వ్యక్తం చేయడం లేదని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని ఉద్ఘాటించారు.

# రీచ్ గ్లోబల్ సేవలు భేష్

## : తిరుపతిఎమ్మెల్యే ఆరణి, కలెక్టర్ వెంకటేశ్వర్




**తిరుపతి జులై 13 (రిపబ్లిక్ న్యూస్)** రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సేవలు అమోఘమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. రీచ్ గ్లోబల్ పౌండేషన్ పదవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. పదవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథులు కేక్ కట్ చేసి డాక్టర్ రమేష్ నాథ్ కు అభినందనలు తెలిపారు. వివిధ రంగాల్లో పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను మెమెంటోతో సత్కరించారు. రీచ్ గ్లోబల్ పౌండేషన్ పదేళ్ళు పూర్తి చేసుకుని పదకొండవ ఏట అడుగుపెట్టడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆపన్న సాయం అవసరమైన అన్ని వర్గాల వారికి రీచ్ గ్లోబల్ సంస్థ సాయంగా నిలబడటం అభినందనీయమన్నారు. పేదలకు సాయపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావడంతోపాటు జాతీయతభావం పెంపుకు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ కృషి ఎనలేనిదని ఆయన చెప్పారు. డాక్టర్ రమేష్ నాథ్ మానవాతవాదని ఆయన కొనియాడారు. కాగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఉన్న ఊరుపై మమకారంతో డాక్టర్ రమేష్ నాథ్ లండన్ లో విలాశవంతమైన జీవితాన్ని కాదనుకొని రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రారంభించి సేవలు అందిస్తుండటం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వానికి చేదోడుగా ఎన్జీఓ లు పలు సామాజిక సేవలు చేస్తున్నాయని ఆయన చెప్పారు. వివిధ వర్గాలను నిస్వార్థంగా సేవలు చేస్తున్న డాక్టర్ రమేష్ నాథ్ కు జిల్లా యంత్రాంగం తన వంతు చేయూత అందిస్తుందని ఆయన తెలిపారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానాన్ని తీసుకొచ్చిందని ఆయన చెప్పారు. ఈ విధానం కింద అట్టడుగున ఉన్న 20శాతం మందిని టాప్ టెన్ లో ఉన్న 10 శాతం మంది ఆదుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో 83వేల మంది బంగారు కుటుంబాలుగా తేలారని వీరిని ఆదుకునేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని ఆయన కోరారు. తాను కలక్టరేట్ పక్కనున్న ఐదు నక్కల కాలనీలోని ఐదు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు ఐదు వేల మంది మార్గదర్శకులు ముందుకు వచ్చారని తక్కిన వాళ్ళు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీని గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ఏపి మేడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరి రావు, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహా యాదవ్, టిటిడి బోర్డ్ మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, రాస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు తదితరలు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన గోదావరి

## పోలవరం నుంచి 7 లక్షల క్యూసెక్కులు విడుదల



పోలవరం, ధవళేశ్వరం, యలమంచిలి, జూలై 13: ఏలూరు జిల్లా పోలవరంలో గోదావరి వరద శాంతించింది. దీంతో పునరావాస కేంద్రాలకు చేరుకున్న ముంపు ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం వద్ద ఆదివారం ఉదయం 41.30 అడుగులు నమోదవగా, సాయంత్రానికి 30.60 అడుగులకు చేరింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేలోకి చేరుకున్న 7,29,590 క్యూసెక్కుల అదనపు జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. పట్టిసీమ శివక్షేత్రం చుట్టూ వరద చుట్టుముట్టింది. లంక భూములు నీటమునిగాయి. కడెమ్మ స్లూయిజ్ వద్ద గేట్లు మూసివేయడంతో వరద స్లూయిజ్ గేట్లను ముంచెత్తింది. ధవళేశ్వరం వద్ద ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిలకడగా కొనసాగి ఆపై తగ్గుముఖం పట్టింది. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 10.90 అడుగులుగా నమోదైంది. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోని కనకాయలంక కాజ్ వేపై అడుగు మేర వరదనీరు ప్రవహిస్తోంది.

# తాండూరులో ఉన్నత విద్యాలయాలు ఏర్పాటు చేయాలి.

## - అధ్యాపకులు పర్యాద రామకృష్ణ



**వికారాబాద్ జిల్లా జులై 13 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలో ఉన్నత విద్యను అభ్యసించడాని కై వేల మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం హైదారాబాద్ వంటి పెద్ద నగరాలకు దూర ప్రాంతాలకు వెళ్ళవలిసి వస్తుంది, అని ఉన్న మన ప్రాంతంలో ఉన్నత విద్యాలయాల ఏర్పాటు ఎంత గానో అవసరం ఉందని తాండూరు కి చెందిన అధ్యాపకులు,సమాజ చైతన్య వాది పర్యాద రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన తాండూరులో ఉన్నత విద్యాలయ పట్ల సామాజిక మాధ్యమంలో వివరించారు రామకృష్ణ మాట్లాడుతూ తాండూరు లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఉన్నతమైన విద్యాలయాలు లేక విద్యార్థినులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందనీ అన్నారు.చాలా మంది విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక అనుకూల పరిస్థితులు లేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. కావున తాండూరులో విద్యార్థుల సౌకర్యార్థం ఉన్నత విద్యాకై ముఖ్యంగా ప్రభుత్వ పీజీ కాలేజి, ఇంజనీరింగ్, ఫార్మసీ,పాలిటెక్నిక్, బీఎడ్, డీఎడ్ లాంటి విద్యాసంస్థల ఏర్పాటు చేయడం ద్వారా చాలా మంది తాండూరు విద్యార్థులు ఉన్నత విద్యావంతులవుతారు, ముఖ్యంగా విద్యార్థినులకు చాలా మేలు జరుగుతుందనీ అన్నారు,అలాగే ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో పారమెడికల్ కోర్సులు ప్రవేశపెట్టాలి, అవకాశముంటే కేంద్ర సైనిక్ స్కూల్,వ్యవసాయ పాలిటెక్నిక్,మైనింగ్ కళాశాల లాంటివి ఏర్పాటు చేస్తే విద్యాభివృద్ధి జరుగుతుందనీ అన్నారు తాండూరు విద్యాభివృద్ధికికై తాండూరులో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటుకు గౌరవ శాసనసభ్యులు మరియు ప్రజాప్రతినిధులు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అన్నీ ఉన్నా మన తాండూరులో ఉన్నత విద్య అవసరం ఎంతగానో ఉందని అన్నారు .

# జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడి ఎన్నికలు



**రాయికల్. జూలై 13.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలోని స్వర్ణకార సంఘం. ఈరోజు నా జరిగిన ఎన్నికల్లో జగిత్యాల జిల్లా నుండి అత్యధిక ఓట్లతోటి గెలిపించిన స్వర్ణకార సంఘం సభ్యులు ఇట్టి కార్యక్రమంలో. కట్రోజ్ వినోదు. సింహాచారి. వీరి ఇద్దరి పైన 19 ఓట్ల మెజార్టీతోటి మూగల మారుతి జిల్లా అధ్యక్షుడు గెలుపొందారు. శ్రీపాద సంతు. ఉపాధ్యక్షుడు. ఇట్టి కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన సంఘ సభ్యులు . సంజీవ్ చారి.. రాజేందర్. . రంగయ్య. నరసయ్య. రవి. గంగాధర్. సుధాకర్. సింహాచారి. . సాగర్. . సత్యం. మురళి. . శ్రీనివాస్. . గోపి. . ప్రసాద్ జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు అని తెలపడం జరిగింది

# రోడ్డు మైసమ్మ కు మొక్కులు చెల్లించుకున్న యువకులు

## బైకులతో ఘనంగా రోడ్డు మైసమ్మ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జులై 13 (రిపబ్లిక్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామ యువత తెలంగాణ రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా ద్విచక్ర వాహనం యజమానులతో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో తొలిసారిగా డీజే సౌండ్స్ తోరోడ్డు మైసమ్మకు బైక్ ర్యాలీతో నిర్వహించారు యజమానులు ప్రజలు మైసమ్మకు ఘనంగా మొక్కులు సమర్పించారు మైసమ్మ తల్లి దీవెనలతో సుఖ సంతోషాలతో ఎల్లవేళలా అందరిని చల్లగా చూడాలని రోడ్డుపై వెళ్లే వాహనాలను ఎల్లవేళలా కాపాడాలని కోరుకుంటూ ఎర్రగుంటపల్లి యువత ప్పొట్టేలు మొక్కులు సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు మరియు సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామానికి చెందిన ఉషా బాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు టిఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయ రెడ్డి , మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, రామ్ సింగ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్, మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు నారాయణ, సంతోష్ కురుమ, సతీష్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం కల్పించడమే జమియాతె ఉలేమా ఏ హింద్ లక్ష్యం







**తాండూరు జూలై 13 (రిపబ్లిక్ న్యూస్)**
నేటి పోటీ ప్రపంచం లో యువత అన్ని రంగాలలో నైపుణ్యం ఆసక్తి కలిగి ఉండి ఉద్యోగం ఉపాధి కోసం అన్ని ప్రయత్నాలు చేసి సాధించాలని జమియాతె ఉలేమా ఏ హింద్ వికారాబాద్ ప్రతినిధులు అన్నారు. శనివారం తాండూర్ పట్టణంలో నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించే లక్ష్యంగా
జమియాతె ఉలేమా ఏ హింద్ వికారాబాద్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత ట్రైనర్ మొహమ్మద్ జుబైర్ నిరుద్యోగం యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగం ఏ విధంగా సాధించవచ్చు వాటి పై అవగాహన నైపుణ్యాన్ని వివరించారు. ముఖ్యంగా ఈ ఎల్ వి, నెట్ వర్కింగ్, సీసీటీవీ, ఐపి టెక్నాలజీ, ఫైర్ అలారం సిస్టం ,లో ఏ విధంగా నైపుణ్యాన్ని ప్రదర్శించాలి ఏ విధంగా ఉపయోగించాలి అనే వాటిపై వివరంగా వివరించారు అదేవిధంగా నూతనంగా ఏఐ టెక్నాలజీ ద్వారా విదేశాలలో కూడా ఉపాధి అవకాశాలు నిండుగా ఉన్నాయని నీటిలో కూడా నైపుణ్యానికి పెంపొందించుకోవాలని వివరించారు. అనంతరం జమియాతె ఉలేమా ఏ హింద్ వికారాబాద్ ప్రతినిధులు అధ్యక్షులు, కార్యదర్శిలు, మౌలానా ముహమ్మద్, అబ్దుర్రహ్మాన్ అఖ్తర్ ఖాస్మీ మాట్లాడుతూ.. దాదాపు నిరుద్యోగులు 150 మంది యువత ఇందులో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. యువతకు ఈ శిక్షణ ట్రైనింగ్ ఇవ్వడంతో ముఖ్య ఉద్దేశం నేటి సమాజంలో యువత అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. నిరుద్యోగ యువకులు ముఖ్యంగా ఉపాధి ఉద్యోగాలను సంపాదించి జీవితంలో పైకి ఎదగాలని అన్నారు నేటి సమాజంలో యువత వ్యసనాలకు అలవాటు పడకుండా సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని లక్ష్యంగా
జమియాతె ఉలేమా ఏ హింద్ లక్ష్యం గా పనిచేస్తుందని అన్నారు. ఉపాధి అవకాశాలు ఏమి ఉన్నా కూడా యువకులకు అన్ని విధాలుగా సహాయక సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలంతా కృషి చేయాలి

## - బిఆర్ఎస్ ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 13( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు అంతా సమిష్టిగా కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలంలోని శానబండ, గొడిశలపేట గ్రామాలలో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గతంలో తన హయాంలో ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి చేసిన పనులను ఇంటింటికి తెలియజేస్తూ,అలాగే మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీలల్లో ఫ్రీ బస్సు మినహా ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజానీకానికందరికీ వివరించాలన్నారు. తులం బంగారం నుండి ఇందిరమ్మ ఇండ్ల వరకు ఎవరికి కూడా పూర్తి స్థాయిలో అందజేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై తిరగబడుతున్న విషయాలను ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించాలన్నారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చిన కార్యకర్తలంతా కలిసిమెలిసి, సంఘటితంగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, బిటుకు శ్రీహరి, మారం జలంధర్ రెడ్డి, గంధం లక్ష్మీనారాయణ, ఎండి. రియాజ్, పడిదం నారాయణ, అల్లె వెంకటేష్ యాదవ్, రామడుగు రాజేష్, మెతుకు స్వామి, భూరగడ్డ మౌనిక, గాదం భాస్కర్, అరికిల్ల మహేందర్, భాగ్యలక్ష్మి, తడవేణి గంగయ్య, గంగాధరి శంకరయ్య, గంధం తిరుపతి, చుంచు మల్లేశం, మేకల రాజేశం, మెరుగు జానీ, సాంబారు సతీష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు టిఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయ రెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్, మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు సంతోష్ కురుమ, సతీష్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

# బోనాల కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పుట్లలో చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ కురుమ గారు శాలువాతో సన్మానించారు వారి వెంట సాయి సంగమేశ్వర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు. గుండె రావు పాటిల్ . ప్రభాకర్ రెడ్డి. మాజీ సర్పంచ్ లు. బీ రాజు. రవీందర్. నర్సిములు.రాజు కురుమ. విజయ్. సాయిలు. రాము. బాలాజీ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు .

# నామకరణం వేడుక కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి. జితేంద్ర నాథ్ షెట్కర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామ ఆప్తుడు నారాయణ షాపింగ్ మాల్ యజమాని అనంత రాము గారి మనవడి తొట్టెల కార్యక్రమంలో పాల్గోనీ చిన్నారికి ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన లిడీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి. జితేంద్ర నాథ్ షెట్కర్ లి వారితోపాటు గుండె రావు పాటిల్. ప్రభాకర్ రెడ్డి. నర్సింహా రెడ్డి మాజీ సర్పంచ్ లు. పాండురంగారెడ్డి .బీ రాజు. సంగ్రామ్ రాథోడ్. అశోక్. రాజశేఖర్. శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు.

# నూతన లింకు రోడ్డు పనులను పరిశీలించిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్**
నారాయణాఖేడ్ నియోజకవర్గంనారాయణాఖేడ్ మున్సిపల్ పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు పనులను పరిశీలించిన లిగౌరవ నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమం లో వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,తౌసిఫ్ మొల్సబ్,శంకర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్

## 92 మోటార్ సైకిళ్లు,08ఆటోలు,60 క్వార్టర్ బాటిళ్లు,07 బీర్ బాటిళ్లు స్వాధీనం - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, జూలై 13, (రిపబ్లిక్ న్యూస్):**
శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా ఆదివారం నేటి తెల్లవారుజామున జిల్లాలోని అన్ని సబ్ డివిజన్లలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు అన్ని సబ్ డివిజన్ల పోలీస్ అధికారుల సూచనలతో క్రింద కనపరిచిన ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది సహాయంతో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.





### కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు

నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోన్నాపురం కాలనీ నందు ఇన్స్పెక్టర్ కృష్ణయ్య ఎస్సై గంగ యాదవ్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 06 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కురుకుంద గ్రామం నందు ఇన్స్పెక్టర్ రాము గారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని పది మోటర్ సైకిల్ 14 క్వాటర్ బాటిల్లును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు రూరల్ సర్కిల్ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో జూటూరు గ్రామం నందు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ గారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 09 మోటార్ సైకిల్లు, 31 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నందికొట్కూరు యు.పి.ఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని జగనన్న కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 10 బైక్లు, 02 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండ్లెం గ్రామం, జూపాడుబంగ్లో మండలం నందు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన రికార్డులు లేని 15 బైక్లు మరియు 15 (180 మి.లీ), 7 బీర్లు, మొత్తం 22 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు, కేసు నమోదు చేస్తున్నారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కోవెలకుంట్ల సర్కిల్ సంజామల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకుమల్ల గ్రామం నందు ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ రమణయ్య ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిల్ 06 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నరసాపురం గ్రామం నందు ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు గారు సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ గారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 21 మోటార్ సైకిలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ బేతంచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గల బుగ్గానిపల్లె గ్రామం నందు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు వారి సిబ్బంది సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 06 మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు."నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# ఘనంగా నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి: ఆంధ్ర రాష్ట్ర లయన్స్ క్లబ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్

**నంద్యాల జూలై 13 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల లయన్స్ క్లబ్ 2025-26 వ సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్. జి .రవి కృష్ణ నూతన కార్య వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన అధ్యక్షులుగా సోమేశుల నాగరాజు,కార్యదర్శిగా తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారిగా అమిదేల జనార్ధన్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.వివిధ పదవులకు, వివిధ కార్యక్రమాల సబ్ కమిటీ చైర్మన్ లుగా పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా లయన్స్ క్లబ్ లో చేరిన సభ్యులతో లయన్స్ సీనియర్ నాయకుడు డాక్టర్ సహదేవుడు ప్రమాణ స్వీకారం చేయించారు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఈ సందర్భంగా లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్య రక్షణ, విద్యా, స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రధాన ధ్యేయంగా లయన్స్ క్లబ్ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసిరెడ్డి,నంద్యాల బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సేవా తత్పరతతో, అంకితభావంతో, నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నంద్యాల లయన్స్ క్లబ్ గత 55 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు ప్రశంసనీయ మన్నారు. ఈ సంవత్సరం కూడా ప్రజలకు నిరంతరం విస్తృత సేవా కార్యక్రమాలు నూతన కార్యవర్గం నిర్వహించాలని కోరారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 210 దేశాలలో, 49 వేల క్లబ్ లలో 14 లక్షల మంది లయన్స్ సభ్యులతో అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. "సర్వేజనా సుఖినోభవంతు" అని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, "పరోపకారార్థం ఇదం శరీరం" అని ఇతరులకు సేవ చేయడం కోసమే మానవ జన్మ అని చాటిచెప్పిన భారతీయ సంస్కృతి అందించిన సేవా స్ఫూర్తితో నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు 55 సంవత్సరాలుగా చేస్తున్నదని తెలిపారు.



ఈ సంవత్సరానికి ప్రమాణ స్వీకారం చేసిన నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గంతో అతిథులు

నూతన అధ్యక్షుడు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే రీతిలో వివిధ సేవా కార్యక్రమాలను ఈ సంవత్సరం చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని,నంద్యాల లయన్స్ క్లబ్ పేరు ఇనుమడింప చేస్తామన్నారు.
ఈ సందర్భంగా నూతన కార్యవర్గం గత సంవత్సరం అధ్యక్ష కార్యదర్శులు గా సేవలు అందించిన నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు లను ప్రత్యేక జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

### వైద్యుల దినోత్సవ పురస్కారాల ప్రదానం

అతిథుల చేతుల మీదుగా నంద్యాల లయన్స్ క్లబ్ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ పెసల అశోక్, డాక్టర్ పెసల సునీత, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ జహంగీర్, డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ శైలజ లకు అందించి ఘనంగా సత్కరించారు.

అతిథులకు నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పి.వి.సుధాకర్ రెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు భవనాసి నాగ మహేష్,కశెట్టి వేణుమాధవ్,కశెట్టి చంద్రశేఖర్, స్నేహ వృద్ధాశ్రమ స్వామి రెడ్డి, చంద్రమోహన్, ఎం.పీ.వి.రమణయ్య, అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు కుటుంబాల తో పాటు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం

## ప్రజల మధ్య, ప్రజల కోసం సుపరిపాలన లక్ష్యంగా అడుగులు వేస్తున్న టీడీపీ ప్రభుత్వం.

**ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, ఒక ప్రజా ఉద్యమం - ఫిరోజ్..**



**నంద్యాల.. జులై..13 (రిపబ్లిక్ న్యూస్)**
సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని 11వ వార్డు చాంద్ బాడా నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి %చీవీణ% ఫిరోజ్ గారు హాజరై ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో వార్డులో అమలు చేసిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.వార్డు ప్రజలు కూటమి ప్రభుత్వ పనితీరు మీద చాలా సంతోషంగా ఉండడం నాకు సంతృప్తినిచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో 11వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ కట్టెల ఆఫ్జల్ భాష, మాజీ కౌన్సిలర్ హనీఫ్, మొయిన్ సాహబ్, క్లస్టర్ ఇన్చార్జిలు కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్, గోవిందు నాయుడు టీడీపీ నాయకులుకృపాకర,జోసెఫ్,బుగ్గరాముడు, 11వ వార్డు బూత్ ఇన్చార్జిలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# నంద్యాల జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చల్లా మధు ఏకగ్రీవ ఎన్నిక...



నంద్యాల.. జులై..13 (రిపబ్లిక్ న్యూస్)
జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నంద్యాలలోని రామకృష్ణ పీజీ కళాశాలలో ఘనంగా జరిగింది . జెశాప్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు చిరంజీవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జెశాప్ రాష్ట్ర నాయకుడు మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అబ్రహం, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నంద్యాల జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చల్లా మధు ఏకగ్రీవ ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉంటూ జర్నలిస్టులు ఎంత ఒత్తిడి లకు గురవుతుంటారని,అప్పుడప్పుడు క్రీడలు ఆడడంతో మానసిక ఉల్లాసం, శారీరక బడలికపోయి ప్రశాంత త



పొందేందుకు దోహదపడుతుందని అన్నారు. అందుకు జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ స్థాపించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.జర్నలిస్టుల క్రీడలకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకుడు మోహన్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు చిరంజీవి తదితర నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ లు నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉంటూ ఎంతో ఒత్తిడి లకు గురవుతుంటారని, సమయం ఉన్నప్పుడు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ద్రుఢత్వం కలిగి ప్రశాంతతకు దోహదపడుతుందని అన్నారు. ఈ ముఖ్య ఉద్దేశముతో జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఉన్న జర్నలిస్టులతో సత్ సంభందాలు మెరుగుపరచుకోవచ్చని, అలాగే ప్రభుత్వ అధికారులతో,



ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయని తెలిపారు. జర్నలిస్టుల యూనియన్లకు అతీతంగా ఈ అసోసియేషన్ ద్వారా ఆటవిడుపు కోసం స్పోర్ట్స్ నిర్వహించడం జరుగుతుందని ,జేశాప్ రాష్ట్ర నాయకుల తో మాట్లాడి త్వరలో నంద్యాలలో రాష్ట్రస్థాయి షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తామన్నారు. అనంతరం జర్నలిస్టులు నంద్యాల నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చల్లా మధు, ప్రధాన కార్యదర్శిగా శివశంకర్ రెడ్డి ,సహాయ కార్యదర్శులు గా సాయి వర్మ ,ప్రదీప్, జాయింట్ సెక్రటరీగా మహబూబ్ బాషా, ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజశేఖర్, కోశాధికారిగా మిద్దె చార్లెస్, ఉపాధ్యక్షులుగా అర్షద్ అలీ ఖాన్ ,బాలునాయక్, గిరి సాగర్ తో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఎన్నికైన సభ్యులను రాష్ట్ర,జిల్లా కార్యవర్గం అభినందించి సన్మానించారు.







printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com